# మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం । 15 । అక్టోబర్। 2026 పేజీలు:10




## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా శ్రీ విద్యా సరస్వతి దివ్య దర్శనం



వర్గల్ అక్టోబర్ 14 (మనం న్యూస్):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వర్గల్ శ్రీ విద్యా సరస్వతి దేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం హిందూ ధర్మంలో ఆదిశక్తి అత్యున్నత రూపమైన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు.

3

## ఆకుల లింగాపూర్, మద్వార్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని నారాయణఖేడ్ శాసనసభ్యుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని ఆకుల లింగాపూర్, మద్వార్ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు.

2



# సద్దుల బతుకమ్మకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి



- కోమటి చెరువులో పారిశుద్ధ్య లోపాలపై కలెక్టర్ హైమావతి ఆగ్రహం
- ఫిర్యాదుల పెట్టెను వెంటనే అందుబాటులోకి తేవాలని ఆదేశం

2

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 14: తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.

బుధవారం సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, మచ్చవానికుంట, నర్సాపూర్ చెరువు, రంగదాంపల్లి చెరువుల వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

### గాంధీ భవన్లో ఘనంగా

## బతుకమ్మ వేడుకలు



- పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

- మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా

పటాన్ చెరు, అక్టోబర్ 14 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను గాంధీ భవన్లో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

3

# సద్దుల బతుకమ్మకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కోమటి చెరువులో పారిశుద్ధ్య లోపాలపై కలెక్టర్ హైమావతి ఆగ్రహం
- ఫిర్యాదుల పెట్టెను వెంటనే అందుబాటులోకి తేవాలని ఆదేశం





మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 14: తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.

బుధవారం సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, మచ్చవానికుంట, నర్సాపూర్ చెరువు, రంగదాంపల్లి చెరువుల వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

### కోమటి చెరువులో పారిశుద్ధ్య లోపాలపై ఆగ్రహం

కోమటి చెరువు వద్ద పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చెరువు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న పర్యాటక శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారిని వెంటనే కలెక్టరేట్కు రావాలని ఆదేశించారు. పర్యాటక, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సద్దుల బతుకమ్మలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

కోమటి చెరువు వద్ద ఫిర్యాదుల పెట్టెను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ డీఈ ప్రేరణ పాండాకు సూచించారు. చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా చెత్తబుట్టలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

### ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన బారికేడ్లు, లైటింగ్, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని, పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

మహిళలు, చిన్నారులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ పనులన్నీ సద్దుల బతుకమ్మలోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో మున్సిపల్ డీఈ ప్రేరణ పాండా, ఏఈలు పృథ్వీ, జమీల్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, శివకుమార్, పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల లింగాపూర్, మద్వార్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్): నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని నారాయణఖేడ్ శాసనసభ్యుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని ఆకుల లింగాపూర్, మద్వార్ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు.

### ఆకుల లింగాపూర్ లో అభివృద్ధి పనుల ప్రారంభం:

ఆకుల లింగాపూర్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ సైడ్ డ్రెయిన్ ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడేందుకు ఈ డ్రెయిన్ల నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

### మద్వార్ గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలు:

మద్వార్ గ్రామంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడ నూతన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించడంతో పాటు, ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాన్ని ప్రారంభించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలలకు ప్రహరీ గోడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన కోవూరు సునీత, కోవూరి లక్ష్మి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు.

అనంతరం మద్వార్ గ్రామంలో కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన





లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల సాధికారత, పేద కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.

మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, మహిళా సమైక్య భవనాలు మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.

గ్రామీణ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కీలకమని, గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

రైతులకు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వరి కోతలు ప్రారంభం కాకముందే ముందస్తుగా



కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

పేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం పథకం, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు రుక్మిణి హనుమండ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మహంకాళి అమ్మవారికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

- శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్
- ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్ధన





పటాన్చెరు, అక్టోబర్ 14 (మనం న్యూస్): శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని శ్రీ మహంకాళి దేవాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రకాష్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, మాణిక్ ప్రభు, మల్లేష్, వినోద్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

- మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా



పటాన్ చెరు, అక్టోబర్ 14 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను గాంధీ భవన్లో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉందన్నారు. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయం మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు, మన ప్రాంతీయ సంస్కృతిని భావితరాలకు అందిస్తోందని తెలిపారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు జరుపుకునే ఈ వేడుకలు తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతాయని ఆమె అన్నారు. ప్రకృతిలో లభించే పూలకు ప్రాధాన్యతనిస్తూ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పండుగగా బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బతుకమ్మ వంటి పండుగలు మహిళల మధ్య సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా ప్రతి ఒక్కరూ ఇలాంటి పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గాంధీ భవన్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు పూల అందాలు, సంప్రదాయ పాటలు, మహిళల ఉత్సాహంతో సందడిగా సాగాయని చెప్పారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకల్లో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండుగ శోభను మరింత పెంచాలని కాట సుధా తెలిపారు.



# శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా శ్రీ విద్యా సరస్వతి దివ్య దర్శనం





వర్గల్ అక్టోబర్ 14 (మనం న్యూస్):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వర్గల్ శ్రీ విద్యా సరస్వతి దేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం హిందూ ధర్మంలో ఆదిశక్తి అత్యున్నత రూపమైన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ విద్యాధరి అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షణం, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూ పచార పూజ, రాజోపచార పూజలు, చండీ హోమం తదితర ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

# బతుకమ్మ – తెలంగాణ సంస్కృతి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక

తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి




గజ్వేల్ అక్టోబర్ 14 మనం న్యూస్: బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదు, అది మన తెలంగాణ బతుకు. తొమ్మిది రోజుల పాటు తంగేడు, గునుగు, బంతి, చామంతి పూలతో బతుకమ్మను పేర్చి, మన ఆడబిడ్డలు ఆడిపాడే తీరులో మన సంస్కృతి, మన ఐక్యత, మన ప్రకృతితో మమేకమయ్యే తత్వం కనిపిస్తుంది అని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి అన్నారు .

బతుకమ్మ పూలన్నీ ఔషధ గుణాలు కలిగినవి, చెరువుల్లో, అడవుల్లో దొరికేవి. ప్రకృతిని పూజించడం మన తెలంగాణ సంస్కృతి. బతుకమ్మను ఆడపడుచులే తయారు చేసి, ఆడపడుచులే పూజిస్తారు. ఇది మహిళా సాధికారతకు నిదర్శనం. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ ఆటలతో మన ఆకాంక్షను చాటాం. కుల, మత, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఒకే చోట చేరి బతుకమ్మ ఆడటం మన ఐక్యతకు ప్రతీక.

రైతు సంస్కృతిని, చెరువులను, పూల సాగు చేసే రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు .

# మనూర్ తహసీల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





మనూర్ , అక్టోబర్ 14, (మనం న్యూస్):సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల కేంద్రంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

మనూర్ డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి ప్రతిభ శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యత, ఆనందాన్ని పెంపొందిస్తుందని, ఇలాంటి వేడుకల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని పేర్కొన్నారు.

బతుకమ్మ విశిష్టత: తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉంది. దసరా నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజుల పాటు మహిళలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రతిరోజూ ఒక్కో పేరుతో బతుకమ్మను కొలుస్తారు. చివరి రోజున సద్దుల బతుకమ్మగా ఘనంగా ముగిస్తారు. ప్రకృతిలో లభించే తంగేడు, గుమ్మడి, బంతి, చామంతి, గన్నేరు, మందార వంటి ఔషధ గుణాలు కలిగిన రంగురంగుల పూలతో కోన ఆకారంలో బతుకమ్మను పేర్చి, మధ్యలో గౌరమ్మను ఉంచి పూజిస్తారు. ఈ పండుగ మహిళలకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, కుటుంబ సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుందని, ప్రకృతిని, పూలను ఆరాధించే గొప్ప సంప్రదాయంగా తెలంగాణ బిడ్డలు భావిస్తారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణు సాగర్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ఐ ఖాజా కుతుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ఖాజా మొయినుద్దీన్, మండల సమాఖ్య ఏపీఎం అనంతయ్య, సీసీలు వీర్ కుమార్, హడమండ్లు, సాయిలు, హనుమంత్ రెడ్డి, మండల సమాఖ్య అకౌంటెంట్ సంజీవ్, మండల సమాఖ్య కంప్యూటర్ ఆపరేటర్ మీనా, వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల అధ్యక్షులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బీఎల్ఓలకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**బతుకమ్మ పండుగ వేళ కూడా బీఎల్ఓలకు ఇబ్బందులా? అధికారుల తీరుపై చిరంజీవి ఆగ్రహం**

మనూర్, అక్టోబర్ 14,(మనం న్యూస్):బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ కోఆర్డినేషన్ సెంటర్ (టీయూసీసీ) నాయకుడు చిరంజీవి డిమాండ్ చేశారు.

బీఎల్ఓలతో పని చేయించుకుంటూ వారికి చెల్లించాల్సిన డబ్బులను సకాలంలో చెల్లించకపోవడం వల్ల వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సమయంలోనైనా ఆడపడుచులు సంతోషంగా పండుగ జరుపుకునే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పని చేయించుకున్న తర్వాత పారితోషికాలు చెల్లించకుండా బీఎల్ఓలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు.

బీఎల్ఓలు తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ, వారికి రావాల్సిన డబ్బుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి బీఎల్ఓలకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేపట్టాల్సి వస్తుందని చిరంజీవి హెచ్చరించారు.

# డిసెంబర్ 8న ఖేడ్లో మానవ హక్కుల అవగాహన సదస్సు, అవార్డుల ప్రదానోత్సవం



మనూర్/నారాయణఖేడ్, అక్టోబర్ 14, (మనం న్యూస్):నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. నర్సింలు ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లోని అంబేద్కర్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, వచ్చే డిసెంబర్ 8న నారాయణఖేడ్లో 'మానవ హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు మరియు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం' నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. సమాజంలో మానవ హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, హక్కుల పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరమని చైర్మన్ రహీం పిలుపునిచ్చారు.

ఈ విలేకరుల సమావేశంలో కమిషన్ రాష్ట్ర ప్రతినిధులు గైని సాయిలు, చిరంజీవి, గౌస్ చిస్తి, రాజు, నర్సింలు, శివానంద, న్యాయవాది ప్రదీప్ కుమార్, విఠల్ రెడ్డి, యేసప్ప తదితరులు పాల్గొన్నారు.

**కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు:**

నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ వీవోఏలు, కార్మిక సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, వైద్యులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజా, యువజన, మహిళా సంఘాల నేతలు, మానవ హక్కుల పరిరక్షణ సంఘాల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, విద్యార్థులు, మహిళలు మరియు సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# మద్యం సేవిస్తే వాహనాన్ని నడపకు...

**వాహనాన్ని నడవాలంటే మద్యాన్ని సేవించకు**

**మద్యం సేవించి వాహనాలను నడిపిన 42 మందికి జైలు శిక్ష**

**ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ**




గజ్వేల్ అక్టోబర్ 14 మనం న్యూస్. మద్యం సేవిస్తే ఎవరైనా సరే వాహనాన్ని నడపవద్దని అలాగే వాహనాలను నడపాలనుకుంటే మద్యాన్ని సేవించవద్దని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ ప్రజలకు సూచించారు.

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎన్నో విలువైన ప్రాణాలు రోడ్డు ప్రమాదాల్లో బలవుతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సత్యనారాయణ ప్రజలను కోరారు.

బుధవారం నాడు ఇటీవల కాలంలో మద్యం సేవించి పట్టుబడిన వారందరినీ పట్టణంలోని మునిసిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా నలభై రెండు మందికి జైలు శిక్షలు న్యాయమూర్తి విధించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ

తాగిన మత్తులో వాహనం నడపడం వల్ల డ్రైవర్ తో పాటు ఎదుటి వారి ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ విషయాన్ని గమనించిన ప్రభుత్వం డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు తీసుకుంటోందని, పట్టుబడితే రూ.10 వేల జరిమానా, జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. వాహనదారులు 'తాగితే బండి నడపకు, బండి నడిపితే తాగకు' అనే నినాదాన్ని పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన

గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు ఈ సందర్భంగా దసరా, దీపావళి పండుగలు వస్తున్న వేళ మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు, కార్లు నడపవద్దు. మీ కుటుంబం మీ కోసం ఇంట్లో ఎదురు చూస్తుంటారు, కావున మీ నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. సురక్షితంగా ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సందేశాన్ని ఇచ్చారు.

# భారతీయ వైద్య సంఘం అధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

గజ్వేల్ అక్టోబర్ 14 మనం న్యూస్: గజ్వేల్ పట్టణంలోని భారతీయ వైద్య సంఘం భవణంలో మహిళా వైద్యుల అధ్వర్యంలో 'బతుకమ్మ సంబరాలు' కార్యక్రమం మంగళవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది.

సృజనాత్మకత ఉట్టి పడేలా అనేక రకాల బతుకమ్మలను తయారు చేసి వైద్యులు తమ తమ కుటుంబాలతో పాల్గొని ఆట పాటలతో అలరించారు. ప్రబోదాత్మకంగా తయారు చేసిన బతుకమ్మలకు బహుమతులు అందజేయడం జరిగింది. మన పండుగల విశిష్టత గురించి ప్రహేళిక(క్విజ్) పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పద్మజ్యోతి, డా. శైలజ, డా. మంజుల, డా. సుజాత, డా. స్రవంతి, డా. గీత, డా. శ్రీలత, డా. మాధవి, డా. సమీక్ష, డా. అఖిల, డా. హైమావతి,డా. ప్రశాంతి, డా. రచన, డా. జ్యోతిర్మయి, రమాదేవి, పద్మావతి, డాక్టర్ రవళి, డా. నరేశ్ బాబు, మల్లయ్య, పెంటాచారి, సద్గుణాచారి, లింగం, నాగమునెయ్య, సాయినాథ్ రెడ్డి, రాజేశ్ కుమార్, కుమార స్వామి,రాజకుమార్, మహిపాల్, శ్రీధర్, సాయి మహేష్, సత్యనారాయణ, అశ్విన్, రవిచంద్ర, సంతోష్, ప్రేమ్ కుమార్, డాక్టర్ చైతన్య ఆనంద్ , ప్రవీణ్ తదితరులు కుటుంబాలతో సహా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఐ. ఎమ్. ఎ. గజ్వేల్ శాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు డా. పద్మజ్యోతి మాట్లాడుతూ గత సంవత్సరం నుండి గజ్వేల్ ఐ. ఎమ్. ఎ. భవణంలో మహిళా వైద్యుల అధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామనీ, తద్వారా మన సంస్కృతీ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందజేయడం జరుగుతుందనీ, వైద్యుల కుటుంబాల మధ్య ఆత్మీయత, బంధుభావన పరిఢవిల్లుతుందని తెలిపారు.

డా. పెంటాచారి మాట్లాడుతూ పూలనే బతుకమ్మ దేవతగా భావించి పూజించే సంస్కృతి మన తెలంగాణ ప్రత్యేకత అని కొనియాడారు.

డా. నరేశ్ బాబు మాట్లాడుతూ ఇలాంటి సామూహిక ఉత్సవాల ద్వారా హిందూ సమాజంలో ఆత్మీయత, బంధుభావన నెలకొల్పి, హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, వారిని దేశం హితం కోసం, ధర్మ రక్షణ కోసం కర్యోన్ముకుల్ని చేయాలి అని పిలుపునిచ్చారు.

సమాజంలో మార్పు కోసం ప్రతి పౌరుడు పంచ సూత్రాలైన స్వదేశీ, సామాజిక సమరసత, పౌర విధుల పాలన, పర్యావరణ పరిరక్షణ పాటించాలనీ, మన హిందూ సమాజంలో గతంలో అవలంబించిన ఉమ్మడి కుటుంబ విలువలను ప్రోత్సహించాలని కోరారు.

# కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ.**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డి, అక్టోబర్ 14 మనం న్యూస్ ప్రతినిధి : ప్రపంచంలో పూలతో జరుపుకునే అరుదైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్ రెవెన్యూ శాఖ, ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీత పాల్గొని బతుకమ్మ పూజాకార్యక్రమాలు నిర్వహించి, బతుకమ్మ ఆడారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.



బతుకమ్మను తెలంగాణ ఇంటి మహాలక్ష్మిగా భావిస్తారని పేర్కొన్నారు. పండుగ విశిష్టతను చాటిచెప్పేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని,అన్నారు . కలెక్టరేట్లో ప్రాంగణంలో నేటినుండి అక్టోబర్ 17 వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు, యువత, మహిళా ఉద్యోగులు, మహిళలు , కలెక్టరేట్ చుట్టుపక్కల గల కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . శాఖల వారీగా బతుకమ్మ సంబురాల నిర్వహణకు రోజువారీ షెడ్యూల్ను రూపొందించడం జరిగింది . వివిధశాఖల తో బతుకమ్మ సంబురాలు ఈ నెల 17 వరకు కలెక్టరేట్ ప్రాంగణంలో పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,మహిళలా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.





# జర్నలిస్టులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**

**జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం.**



సంగారెడ్డి, అక్టోబర్ 14 మనం న్యూస్ ప్రతినిధి : విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే పాత్రికేయులు తమ ఆరోగ్య పరిరక్షణకు తగిన ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.సన్రైజ్ ఆసుపత్రి, సహకారంతో, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో బుధవారం సన్రైజ్ ఆసుపత్రి లో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల సేవలు అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిడి, సమయాభావం కారణంగా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చనితెలిపారు.జర్నలిస్టులు,తమతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు ఉచిత వైద్య సంప్రదింపులు అందించడంతోపాటు అవసరమైన వారికి ఈసీజీ, 2డీ ఎకో, రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె, ఊపిరితిత్తులు, ఎముకలు, కీళ్లు, మధుమేహం, నాడీ సంబంధిత సమస్యలతోపాటు మహిళల ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందించారు.





ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైజల్ అలీ, జిల్లా అధ్యక్షుడు బండారి యాదగిరి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీ, సన్రైజ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ స్వామి గౌడ్, రథసారథి తెలుగు దినపత్రిక సంపాదకుడు సంతోష్ గౌడ్, జర్నలిస్టు సంఘాల నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# పీఐసీ కమిటీ సమావేశంలో 54 ఎజెండా అంశాలకు ఆమోదం

**రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి.**

**రుణాల మంజూరు, వసూళ్లు, డిపాజిట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**బ్యాంకు కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలి.**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**





సంగారెడ్డి, అక్టోబర్ 14 మనం న్యూస్ ప్రతినిధి :-

జిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో మంజూరు చేయడంతో పాటు, రుణాల వసూళ్లు, డిపాజిట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బుధవారం సంగారెడ్డిలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇన్ చార్జి కమిటీ చైర్మన్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన పీఐసీ సమావేశం, జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన పర్సన్ ఇన్ చార్జి కమిటీ సమావేశంలో 54 ఎజెండా అంశాలకు కమిటీ ఆమోదం తెలిపింది.

అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశంలో బ్యాంకు కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలు, రుణాల మంజూరు, రుణాల వసూళ్లు, డిపాజిట్ల సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం పంట రుణాలు, ఇతర రుణ సదుపాయాలను సకాలంలో అందించాలని తెలిపారు.

మంజూరు చేసిన రుణాల వసూళ్లను వేగవంతం చేసి, నిరర్థక ఆస్తులు (ఎన్పీఏలు) పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకులో డిపాజిట్లను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, రైతులు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలను సులభతరంగా, పారదర్శకంగా అందించాలని సూచించారు.

బ్యాంకు ఆర్థిక పరిస్థితి, వ్యాపార లావాదేవీలు, నిర్దేశిత లక్ష్యాల సాధనలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, బ్యాంకు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు.

బ్యాంకు అభివృద్ధితో పాటు రైతుల ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

అదేవిధంగా, రికవరీ శాతం తక్కువగా ఉన్న రామాయంపేట, సంగారెడ్డి లోకల్ బ్రాంచ్, ఝరాసంగం, శంకరంపేట-ఆర్, సిద్దిపేట-2 శాఖల అధికారులకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డీసీసీబీ బ్యాంకు సీఈఓ ఎం. సురేష్, నాబార్డ్ డీడీఎం ఎం.వి. కృష్ణ తేజ, జనరల్ మేనేజర్లు కె. జనార్ధన్, జి. శ్రీనివాస్, డీజీఎంలు కె. చంద్రశేఖర్ రెడ్డి, ఎం. రమేష్, ఏజీఎంలు జి. యాదగిరి, జి. శ్రీనివాస్, కె. వెంకటేశం, ఎల్. సంగమేశ్వర్, ఎ. కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా బౌద్ధ దమ్మదీక్షా దివస్

**గుండ్లమాచునూరు, ముచ్చర్ల, పల్వనూర్ లలో బుద్ద వందనం**

హత్నూర (మనం న్యూస్) అక్టోబర్ 14: జ్ఞానమే మోక్షానికి మార్గం అని నమ్మిన శాంతి స్వరూపుడు గౌతమ బుద్ధుడి దీక్షను డాక్టర్ అంబేద్కర్ స్వీకరించిన దమ్మ దీక్షా దివస్ ను మండలంలో ఆయా గ్రామాల్లో అంబేద్కర్ అనుయాయులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాల వద్ద గౌతమ బుద్ధుడి చిత్ర పటాలకు పూల మాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి బుద్ధవందనం చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దల్ మాజీ జాతీయ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు సాయమొల్ల చంద్రయ్య మాచునూర్ లో యువకులనుద్దేశించి మాట్లాడుతూ, సామాజిక విప్లవ కారుడు, అణగారిన వర్గాల ఆరాధ్యదైవం, దళితుల వైతాళికులు, భారత రాజ్యాంగ శిల్పి, ప్రపంచ మేధావి అయినటువంటి బోధి సత్వ బాబా సాహెబ్ అంబేద్కర్ భవిష్యత్ తరాల మేలు కోరి 1956 అక్టోబర్ 14న బౌద్ధ దీక్షా స్వీకరించారని అన్నారు. తాను యాభై రోజుల్లో పరి నిర్యాణం చెందబోయే రోజులు సమీపిస్తున్నాయన్న విషయం ముందే గ్రహించిన అంబేద్కర్, అప్పటికే 24ఏళ్ళక్రితం ఒక సందర్భంలో తాను హిందువుగా పుట్టినప్పటికీ, హిందువుగా మాత్రం చావబోననీ శపథం చేసిన విధంగానే మహారాష్ట్ర లోని నాగపూర్లో సుమారు ఐదు లక్షల మంది అనుయాయులతో బౌద్ధ దీక్షను స్వీకరించిన గొప్ప దర్శనికులు అంబేద్కర్ అని కొనియాడారు. దీక్షా స్వీకరించిన యాభై రెండోరోజునే 1956 డిసెంబర్ ఆరోతేదీన పరి నిర్యాణము చెందారని అన్నారు.నేటి యువకులంతా డాక్టర్ అంబేద్కర్ ఆలోచనా విధానాలను అవలంబిస్తూ బుద్ధుని బోధనలోని అష్టాంగ మార్గంలో నడిచి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు. ముచ్చర్ల దీక్షా దివస్ లో సామాజిక ఉద్యమ నాయకులు, మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ రావు, పల్వనూర్ లో ఆల్ ఇండియా సమతా సైనిక్ దల్ నాయకులు ఆవుల నగేష్ లు నేతృత్వం వహించగా ఆయా గ్రామాల్లో సామాజిక సంఘాల నాయకులు దీక్షా దివస్ లను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల్లో ఆవుల నర్సింలు, తాలుక పెంటేష్, సీహెచ్ లక్ష్మణ్, టి యాదగిరి, వై రాజు, లక్కీ,యం శ్రీశైలం, ఆమ్రపాలి, వెన్నెల పాలి, విజయ్, మహేష్, రాము, సాయి కుమార్ట్, శ్రీనివాస్, సంపత్, సురేష్, అపోజ్ తదితరులు



# నంగునూరులో ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు

**మహిళల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిదర్శనం**

నంగునూరు, అక్టోబర్ 14 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు నిదర్శనమని నంగునూరు రెడ్డి సంఘం మహిళలు తెలిపారు. నంగునూరు మండల కేంద్రంలో రెడ్డి సంఘం మహిళల ఆధ్వర్యంలో ఐదో రోజు అట్ల బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

ప్రతి ఏటా బతుకమ్మ పండుగలో భాగంగా ఐదో రోజు అట్ల బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకుంటామని మహిళలు తెలిపారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అట్ల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అట్లను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి, ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బతుకమ్మ పండుగ మహిళలందరినీ ఒకచోట చేర్చి, వారిలో ఐక్యత, సోదరభావం, ఆప్యాయతలను పెంపొందిస్తుందని రెడ్డి సంఘం మహిళలు అన్నారు. పూలతో బతుకమ్మలను పేర్చడం, సంప్రదాయ పాటలు పాడటం, సామూహికంగా వేడుకల్లో పాల్గొనడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకమైన అంశాలని తెలిపారు. పండుగల ద్వారా కుటుంబ సభ్యులు, బంధువులు, మహిళలు పరస్పరం కలుసుకొని ఆనందంగా గడిపే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

అట్ల బతుకమ్మ సందర్భంగా మహిళలందరూ కలిసి పండుగ సంబరాలను జరుపుకోవడంతో నంగునూరు మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సామూహిక భోజనాలు నిర్వహించనున్నట్లు మహిళలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలసదన్లో న్యాయ అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి, అక్టోబర్ 14 మనం న్యూస్ ప్రతినిధి: అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు సంగారెడ్డిలోని బాలసదన్లో బాలికల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై బాలికలకు వివిధ చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు.




ఈ సందర్భంగా బి. సౌజన్య మాట్లాడుతూ, సమాజంలో బాలికలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలికలు విద్య, ఆరోగ్యం, భద్రత మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బాలికల హక్కుల పరిరక్షణ, వారి అభివృద్ధి మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ మరియు సంబంధిత శాఖలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బాలికలకు బాలల హక్కులు, విద్యా హక్కు, బాల్యవివాహాల నిషేధం, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా నివారణ మరియు బాలల రక్షణకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. బాలికలపై ఎలాంటి వేధింపులు, వివక్ష లేదా అన్యాయం జరిగినా మౌనంగా ఉండకుండా, నమ్మకమైన పెద్దలు, సంబంధిత అధికారులు లేదా చట్టపరమైన సహాయ సంస్థలను సంప్రదించాలని సూచించారు.

బాలికలు తమ వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, మంచి స్పర్శ-చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించాలని, అసౌకర్యం కలిగించే పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే బాధ్యతగల వ్యక్తులకు తెలియజేయాలని వివరించారు. ఆన్లైన్లో అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, సైబర్ వేధింపులకు గురికావడం వంటి ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

బాలికల సంక్షేమం, రక్షణ మరియు పునరావాసానికి సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరిస్తూ, బాలికలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసే వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. బాలల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా, వారి గౌరవాన్ని కాపాడుతూ, వారికి సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని, న్యాయ సహాయం పొందడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి న్యాయ సలహా, సహాయం పొందవచ్చని తెలిపారు. బాలల సమస్యల పరిష్కారంలో సంబంధిత బాలల సంక్షేమ కమిటీలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు ఇతర సంబంధిత సంస్థల సేవలు కూడా కీలకమని వివరించారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, సమానత్వం మరియు సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. బాలికలు తమలోని ప్రతిభను గుర్తించి, లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమశిక్షణతో చదువుతూ సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, తమ హక్కులను తెలుసుకునేలా చేయడం, అన్యాయం జరిగినప్పుడు సహాయం పొందే మార్గాలను వివరించడం మరియు భద్రతపై చైతన్యం కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి బాలికల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం మరియు సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయ సేవలు అందించడంలో భాగంగా ఇటువంటి న్యాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.



# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

హుస్నాబాద్,రిపోర్టర్ :అక్టోబర్ 14, మనం న్యూస్: భారత పౌరులందరూ స్వేచ్ఛా సమానత్వాలతో జీవించే హక్కును అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ఇచ్చిందని, దానిని పరిరక్షించే బాధ్యత మన అందరిదని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక హుస్నాబాద్ మండల అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్ పిలుపునిచ్చారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 1956లో నాగపూర్ లో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన (దమ్మదీక్ష దివస్) సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ తరతరాలుగా మతోన్మాద మనువాద సిద్ధాంతం మూలంగా సమాజంలో తీవ్ర అసమానతలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిచ్చెన మెట్ల వ్యవస్థ ద్వారా ప్రజలను బానిసల చేసి హింసించారని అన్నారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ అకృత్యాలను గమనించి భారతీయులకు అందరికీ సమాన హోదా కలిగేలాగా భారత రాజ్యాంగం అందించాడని, మతాలను వ్యతిరేకిస్తూ, బౌద్ధ ధర్మాన్ని ఆచరించాడని తెలిపారు. 1956లో నాగపూర్ లో లక్షలాదిమంది అనుచరులతో బౌద్ధ దమ్మాన్ని స్వీకరించాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్న రాజు, జనజాగృతి కళాసమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర వెంకన్న గౌడ్, ఇరుగు రమేష్, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్, రైతు సేవా సమితి అధ్యక్షుడు అబ్బరవేని రవీందర్, రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక అక్కన్నపేట మండల అధ్యక్షులు తొందూరి ఎల్లయ్య, వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు నాంపల్లి సమ్మయ్య, గాజుల చంద్రయ్య, పెట్టుగడి కనకరాజు, కత్తుల సమ్మరాజు, సట్ల అజయ్, పొడిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ నిధులచే గ్రామాల అభివృద్ధి..!

**భూక్య సంపత్ నాయక్, బిజెపి మండల అధ్యక్షులు హుస్నాబాద్**

**కుచనపల్లి గ్రామంలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మూడు లక్షల మంజూరు.**



హుస్నాబాద్, రిపోర్టర్:అక్టోబర్ 14, మనం న్యూస్; కేంద్ర ప్రభుత్వ నిధులచే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని అందులో భాగంగా హుస్నాబాద్ మండలం కుచనపల్లి గ్రామంలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.3 లక్షల ఎంపీ నిధులు మంజూరు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు హుస్నాబాద్ బిజెపి మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ తెలిపారు.

గ్రామంలో సర్వే నంబర్ 438/అలో కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుంచి రూ.3 లక్షలు మంజూరు కావడం జరిగిందని,గతంలో కూడా హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం ఎంపీ నిధుల ద్వారా బోర్లు, మోటార్లు, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.రానున్న రోజుల్లోనూ హుస్నాబాద్ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి మరిన్ని ఎంపీ నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తామని బుక్యా సంపత్ నాయక్ తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

## హుస్నాబాద్‌లో అనుమతులు లేకుండానే బాణాసంచా తాత్కాలిక దుకాణాలు

**ముందస్తు అనుమతి తప్పనిసరి అని పోలీసులు సూచించినా పట్టించుకోవడం లేదు**

**లైసెన్స్ లేకుండానే విచ్చలవిడిగా దీపావళి పటాకులు అమ్ముతున్నారు**

హుస్నాబాద్, రిపోర్టర్: అక్టోబర్ 14, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో దసరా,దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు తప్పనిసరిగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి మరియు లైసెన్స్ పొందాలని స్థానిక పోలీసులు సృష్టం చేస్తున్నప్పటికీ హుస్నాబాద్ పట్టణంలో తాత్కాలిక బాణాసంచా దుకాణాదారులు మాత్రం ఏలాంటి అనుమతులు లైసెన్సులు లేకుండా అడ్డగోలుగా బాణసంచా దీపావళి పటాకులు అమ్ముతున్నారు.వీరికి హోల్ సేల్ దుకాణదారుల నుండి సరఫరా అవుతున్నట్లు తెలుస్తున్న తాత్కాలిక దుకాణదారులు లైసెన్స్ లేకుండానే పటాకులు అమ్ముతున్నారని,అనుకోని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని వెంటనే వీరిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. తాత్కాలిక దుకాణదారులకు లైసెన్స్ లేకుండా అమ్మడానికి అధికారులు మద్దతిస్తున్నారా లేక స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు మద్దతిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీపావళి పటాకులు దుకాణం ఏర్పాటు చేయాలంటే పోలీసుల అనుమతితో పాటు బాణాసంచా విక్రేతలు నిర్దేశిత అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి. ప్రాథమిక అగ్నిమాపక పరికరాలను దుకాణాల వద్ద అందుబాటులో ఉంచాలి. కానీ అవి ఏమి పట్టించుకోకుండా పట్టణంలో అడ్డగోలుగా తాత్కాలిక దీపావళి పండుగ దుకాణాలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా ఏర్పాటు చేసే అనధికార బాణాసంచా దుకాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపు

మనూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్):నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు మరియు ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన పట్టణ నివాసుల కోసం రేపు అనగా తేదీ: 15.10.2026 గురువారం నాడు నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ అండ్ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తెలిపారు.

పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకొని, కొత్త ఓటరు నమోదుకు అవసరమైన పత్రాలతో క్యాంపునకు హాజరై తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

# పాదరస కాలుష్యంపై ప్రపంచ దేశాల దృష్టి

**తొలిసారిగా భారత్లో అంతర్జాతీయ సదస్సు.. ఐఐటీ హైదరాబాద్ వేదికగా 26 దేశాల నిపుణుల సమాగమం**

**పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యంపై కీలక చర్చలు**

**ప్రపంచ ఆరోగ్య సంస్థ భాగస్వామ్యం.. అంతర్జాతీయ శాస్త్రీయ పురస్కారాల ప్రదానం**



కంది, అక్టోబర్ 14 (మనం న్యూస్): ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్న పాదరస కాలుష్యంపై అంతర్జాతీయ స్థాయిలో సమష్టి కార్యాచరణకు హైదరాబాద్ వేదికగా నిలిచింది. పాదరసం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం, మానవ ఆరోగ్యంపై పడుతున్న ప్రభావాలు, కాలుష్య నియంత్రణకు అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై చర్చించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు ఐఐటీ హైదరాబాద్లో సమావేశమయ్యారు. పాదరసాన్ని ప్రపంచవ్యాప్త కాలుష్య కారకంగా పరిగణిస్తూ నిర్వహించే 17వ అంతర్జాతీయ సదస్సు (ఐఇక్కు 2026) అక్టోబర్ 4 నుంచి 9 వరకు ఆరు రోజులపాటు కొనసాగి ముగిసింది. ఈ సదస్సు 36 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా భారత్లో నిర్వహించడం విశేషం. మొత్తం 26 దేశాల నుంచి శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ అధికారులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొని తమ




పరిశోధనలు, అనుభవాలను పంచుకున్నారు.

**కాలుష్య నియంత్రణే ప్రధాన ఎజెండా**

పాదరసం ఉద్గారాలు, పర్యావరణంలో దాని వ్యాప్తి, జీవవ్యవస్థలపై ప్రభావం, మానవ శరీరంలో కలిగించే అనర్థాలు, ప్రజారోగ్య పరిరక్షణ వంటి అంశాలు సదస్సులో ప్రధాన చర్చనీయాంశాలుగా నిలిచాయి. పర్యావరణంలో పాదరసం ప్రయాణించే తీరును అధ్యయనం చేయడంతో పాటు, దాని నియంత్రణకు శాస్త్రీయ పరిశోధనలను ప్రభుత్వ విధానాలతో అనుసంధానించాల్సిన అవసరాన్ని నిపుణులు ప్రాధాన్యంగా చర్చించారు. ప్లీనరీ సమావేశాలు, సాంకేతిక చర్చలు, వర్క్షాప్లు, శాస్త్రీయ ప్రదర్శనల ద్వారా వివిధ దేశాల పరిశోధకులు తమ అధ్యయనాలను వివరించారు.

**ఐఐటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సమన్వయం**

అంతర్జాతీయ సదస్సు చక్రంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని భారతదేశంలో సొసైటీ ఆఫ్ క్లైమేట్, ఎన్విరాన్మెంట్ అండ్ సస్టైనబిలిటీ సమన్వయం చేసింది. ఐఐటీ హైదరాబాద్కు చెందిన ప్రొఫెసర్ ఆసిఫ్ ఖురేషీ, యునైటెడ్ కింగ్డమ్లోని బ్రిస్టల్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ జగన్నాథ్ బిస్వకర్మ సంయుక్తంగా సదస్సుకు అధ్యక్షత వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ డీన్ ప్రొఫెసర్ జి.ఎన్. శాస్త్రి, మినమాటా కన్వెన్షన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ మోనికా స్టాంకివిచ్, ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన డాక్టర్ ఎలెనా జర్డాన్, ప్రొఫెసర్ మిలెనా హోర్వాట్ తదితరులు పాల్గొన్నారు.

**శాస్త్రీయ ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు**

సదస్సు ప్రారంభోత్సవంలో పాదరసం పరిశోధన రంగంలో విశేష సేవలందించిన శాస్త్రవేత్తలకు అంతర్జాతీయ పురస్కారాలు అందజేశారు. వాతావరణంలో పాదరసం, భూసంబంధ పర్యావరణ వ్యవస్థలు-వాతావరణం మధ్య దాని మార్పిడిపై దీర్ఘకాలిక పరిశోధనలు చేసిన ప్రొఫెసర్ మే గస్టిన్కు జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. పాదరసం పరిశోధనలో విశేష ప్రతిభ కనబరిచిన డాక్టర్ కింగ్రు వుకు వర్ధమాన పరిశోధక పురస్కారాన్ని అందించారు. అదేవిధంగా విద్యార్థి పురస్కారాలకు ఎంపికైన 24 మంది పరిశోధకులను సత్కరించారు. యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించడం, అంతర్జాతీయ పరిశోధనా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ పురస్కారాల ముఖ్య ఉద్దేశం.

**పరిశోధన నుంచి కార్యాచరణ వరకు..**

పాదరసం కాలుష్యాన్ని నియంత్రించడం కేవలం శాస్త్రవేత్తలకే పరిమితమైన అంశం కాదని, ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, పరిశ్రమలు, ప్రజారోగ్య విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సదస్సు ప్రాధాన్యాన్ని చాటింది. పరిశోధనల్లో వెలుగుచూసే అంశాలను పర్యావరణ విధానాలు, కాలుష్య నియంత్రణ చర్యల్లోకి తీసుకురావడంపై దృష్టి సారించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ భాగస్వామ్యం ప్రజారోగ్య కోణంలో ఈ అంశానికి మరింత ప్రాధాన్యాన్ని తీసుకొచ్చింది.

మొత్తంగా, ఐఐటీ హైదరాబాద్లో నిర్వహించిన ఐఇక్కు 2026 అంతర్జాతీయ సదస్సు పాదరస కాలుష్యంపై ప్రపంచ దేశాల మధ్య శాస్త్రీయ విజ్ఞాన మార్పిడికి, పరిశోధనా సహకారానికి, పర్యావరణ పరిరక్షణ దిశగా సమన్వయ చర్యలకు కీలక వేదికగా నిలిచింది. పర్యావరణ భద్రతతో పాటు భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని కాపాడేందుకు శాస్త్రీయ పరిశోధనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చుకోవాల్సిన ఆవశ్యకతను మరోసారి ముందుకు తెచ్చింది.

# దసరా సెలవుల్లో ఇళ్లకు ఇంటి ఇంటికి తాళాలు వేసి ఊళ్ళకి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

**బొల్లారం సిఐ సుధీర్ కుమార్ .**

**ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి.**

ఐడిఏ బొల్లారం , అక్టోబరు 14; మనం న్యూస్;

దసరా సెలవులు సందర్భంగా సొంత ఊర్లకు విహారయాత్రలకు వెళ్లే ప్రజలు ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బొల్లారం సిఐ సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని విలువైన వస్తువులు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు బంగారం నగదు వంటి విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా సురక్షితమైన ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలని తెలిపారు ఇంటి తలుపులు కిటికీలను పూర్తిగా మూసివేసి నాణ్యమైన తాళాలు వేయాలని సూచించారు ఇంటి యజమానులు ఊరికి వెళ్లే విషయాన్ని నమ్మకమైన




పొరుగు వారికి సెక్యూరిటీ సిబ్బందికి తెలియజేసి ఇంటిపై నిగా ఉంచేలా చూడాలన్నారు సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని రాత్రివేళ ఇంటి పరిసరాలలో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు తాము ప్రయాణిస్తున్న వివరాలను ఇంట్లో ఎవరూ లేరు అన్న విషయాన్ని సోషల్ మీడియాలో బహిరంగంగా వెల్లడించవద్దని హెచ్చరించారు ఇంటి తాళాలు బయట కనిపించే విధంగా ప్రదేశాలలో దాచిపెట్టడం వంటి నిర్లక్ష్యం చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు కాలనీ నివాస ప్రాంతాల అనుమాన వ్యక్తులు కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు ఫోన్ చేయాలని సుదీర్ కుమార్ సూచించారు ప్రజలు పోలీసులకు సహకరిస్తూ అప్రమత్తంగా ఉంటే దొంగతనాలు నివారించవచ్చునని అన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

**రూ.15 వేల జరిమానా విధిస్తూ సిద్దిపేట కోర్టు తీర్పు**

సిద్దిపేట, అక్టోబర్ 14 మనం న్యూస్ :- సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు మిట్టపల్లి రాజు (35)కు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15 వేల జరిమానా విధిస్తూ సిద్దిపేట మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వై. జయప్రసాద్ తీర్పు వెల్లడించారు.

2017లో నమోదైన కేసు.. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017 డిసెంబర్ 17న ఈ కేసు నమోదైంది. బాధితురాలిపై అత్యాచారానికి ప్రయత్నించగా ఆమె నిరాకరించడంతో నిందితుడు కట్టెతో తలపై కొట్టినట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో బాధితురాలికి రక్తగాయమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పటిష్టమైన సాక్ష్యాధారాలతో ఛార్జిషీట్.. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి సిద్దిపేట రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సమగ్ర విచారణ చేపట్టి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించారు. అనంతరం పటిష్టమైన ఛార్జిషీట్ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మారాములు న్యాయస్థానంలో వాదనలు వినిపించారు.




సాక్ష్యాధారాలను పరిశీలించి తీర్పు.. కేసు విచారణలో భాగంగా సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర అంశాలను పరిశీలించిన సిద్దిపేట మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వై. జయప్రసాద్ నిందితుడిని దోషిగా నిర్ధారించారు. నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

పోలీసు అధికారులకు సీపీ అభినందనలు.. ఈ కేసు దర్యాప్తు, విచారణలో ప్రస్తుత సిద్దిపేట రూరల్ సీఐ విద్య భాస్కర్, ఎస్ఐ డి. నవత, సాక్ష్యాల నమోదు ప్రక్రియలో పాల్గొన్న ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీడీఓ రవి, భరోసా ఇన్చార్జి అధికారి ఇన్స్పెక్టర్ బి. దుర్గా, భరోసా లీగల్ అధికారి సౌమ్యతో పాటు భరోసా సిబ్బంది సమన్వయంతో సహకరించారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను, సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కొల్కూరి భాస్కర్ రెడ్డి

**- దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు..**
**- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానం.. ఘన సన్మానం**
**- మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలి:కొల్కూరి భాస్కర్ రెడ్డి**



పటాన్చెరు, అక్టోబర్ 14 (మనం న్యూస్): పటాన్చెరు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ మహంకాళి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నాయకులు కొల్కూరి భాస్కర్ రెడ్డి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో భక్తితో ప్రార్థనలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కొల్కూరి భాస్కర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహంకాళి అమ్మవారి ఆశీస్సులు పటాన్చెరు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ ఎం. సపాన దేవ్, నాయకులు వి. ప్రకాష్ రావు, మాణిక్ ప్రభు, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో సత్తా చాటిన చిన్నారి వాసవి

**- ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అభినందనలు**
**- జాతీయ స్థాయిలో ఐదో స్థానం సాధించిన బాలికకు ఘన సత్కారం**

రామచంద్రపురం, అక్టోబర్ 14 (మనం న్యూస్): విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో ముఖ్యమని, యోగాసనాల సాధనతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో ప్రతిభ కనబరిచి ఐదో స్థానం సాధించిన సంగారెడ్డి పట్టణానికి చెందిన చిన్నారి వాసవి నిర్రాభంగిని ఆయన అభినందించారు. రాజస్థాన్లోని జైపూర్ నగరంలో అక్టోబర్ 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించిన 51వ సబ్-జూనియర్, జూనియర్ నేషనల్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్-2026లో వాసవి తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించారు. యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో సబ్-జూనియర్ (గ్రూప్-ఏ (8-10 సంవత్సరాల బాలికల విభాగం)లో అత్యంత క్లిష్టమైన యోగాసనాలను ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఐదో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన వాసవి, సంగారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచారని అంజిరెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా రామచంద్రపురంలోని తన నివాసంలో వాసవిని కుటుంబ సభ్యులతో కలిసి కలుసుకున్న ఆయన, శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులోనూ వాసవి మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరితో పాటు పలువురు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్ డీఎస్పీ కార్యాలయ రైటర్కు ఉత్తమ సేవా పురస్కారం

మనూర్, అక్టోబర్ 14, (మనం న్యూస్):సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సబ్ డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ కుమార్ కు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ప్రేమ్ కుమార్ ఈ ప్రశంసా పత్రాన్ని



అందుకున్నారు. విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీసు శాఖలో తనకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ప్రశంసా పత్రం అందుకోవడంలో సహకరించిన డీఎస్పీతో పాటు సీఐలు, ఎస్ఐలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ మరింత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బతుకమ్మ నిమజ్జనానికి సిద్ధమవుతున్న బతుకమ్మ కుంట

**బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు ముమ్మరం.. సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా ఆధ్వర్యంలో పనులు**

మనం న్యూస్ రేగోడ్ అక్టోబర్ 14 సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రేగోడ్ మండల కేంద్రంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బతుకమ్మ పండుగ ముగింపు సందర్భంగా నిర్వహించే నిమజ్జన కార్యక్రమానికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తున్నారు.





రేగోడ్ గ్రామ సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట పరిసరాల్లో అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించారు. పండుగ సందర్భంగా మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను ఆడిపాడుతూ నిమజ్జనం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. కుంట పరిసరాలు, రహదారుల వద్ద సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.

బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పండుగ వేళ గ్రామంలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫాజిల్ పంచాయతీ కార్యదర్శి అరుణ్, కరోబార్ హరీష్ కుమార్, ఉన్నారు

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి... కలెక్టర్ హైమావతి

**– చెరువుల వద్ద పారిశుధ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి**





మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 14; జిల్లాలో బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.

బుధవారం సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, మచ్చవానికుంట, నర్సాపురం, రంగదాంపల్లి చెరువుల వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కోమటి చెరువు వద్ద పారిశుధ్య నిర్వహణలో లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సద్దుల బతుకమ్మ వరకు పరిశుభ్రతతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. టూరిజం, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

చెరువుల వద్ద మహిళలు, పిల్లలు ప్రమాదవశాత్తు నీటిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, చెత్త వేయకుండా డస్ట్బిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతిరోజూ బతుకమ్మ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.

వేడుకలు జరిగే ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్ దీపాలు, రహదారులు, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో బారికేడ్లు, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ప్రేరణ, సంబంధిత అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులు, స్థానిక వార్డు అధికారులు పాల్గొన్నారు.



## వేదమంత్రోచ్చారణలతో వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**భక్తి పారవశ్యంలో జన సందోహం.**

**అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీవారి కల్యాణం.**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) అక్టోబర్ 14 : వేదమంత్రోచారణలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత బట్టి శ్రద్ధలతో గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ వంశపారంపర్య అర్చకులు కెవి నరసింహాచార్యులు, వేద పండితుల బృందంతో శాస్త్రక్తంగా కళ్యాణ క్రతువును పూర్తి చేశారు. స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని భక్తులు తిలకించి గోవింద నామ స్మరణలతో మారు మ్రోగించారు.

ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల. బాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని. కుమార్ గౌడ్, గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల. సంధ్యా గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి ఆశీస్సులు పొంది అనంతరం అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు.



## హత్నూర - పటాన్ చెరువు నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

**నర్సాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ను కలిసిన సర్పంచ్ ఎల్లయ్య**



హత్నూర (మనం న్యూస్) అక్టోబర్ 14: మండల కేంద్రమైన హత్నూర నుంచి పటాన్ చెరువు వెళ్లే నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య బుధవారం నాడు నర్సాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.గత ముప్పైరెండేళ్ల క్రితం నుంచి కొనసాగిన బిహెచ్ఈఎల్ డిపో ఆర్టీసీ బస్సు, హత్నూర లో నైట్ హాల్ట్ ఉన్నన్ని రోజులు ప్రజలకు ఎంతో సౌకర్యం ఉండేదని మేనేజర్ తో వివరించారు.హత్నూర పరిసర ప్రాంత గ్రామాలైన లింగాపూర్, గోవింద రాజు పల్లి, చిక్ మద్దూర్, కొన్యాల, పన్యాల, బడంపేట, మదుర,నాగులదేవులపల్లి, బ్రాహ్మణ గూడ, నవాబ్ పేట తదితర గ్రామాల ప్రజలు నిత్యం వివిధ పనులు, వ్యాపారాల నిమిత్తం సకాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వెళ్లి వచ్చేవారని తెలిపారు.నర్సాపూర్ ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు అయినప్పటినుంచే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు.ఈ విషయమై నర్సాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు ఎల్లయ్య చెప్పారు.ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ పండుగ రవి కుమార్, ఉపసర్పంచ్ చెక్క మానస రవీందర్ గౌడ్, కొండెగళ్ళ రవి తదితరులున్నారు.



## సంగారెడ్డి పట్టణ టీఎన్జీవోస్ అధ్యక్షులుగా యాదవ రెడ్డి ఎన్నిక

సంగారెడ్డి అక్టోబర్ 14 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణ టిఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగారెడ్డి జిఎన్జి ఎస్ పట్టణ సంఘం నూతన కార్యవర్గానికి జేఏసీ చైర్మన్ మహమ్మద్ జావిద్ అలీ టీఎన్జీవోస్ కార్యదర్శి వేల్పూర్ రవి అధ్యక్షతన నిర్వహించి ఈ ఎన్నికను ఎన్నుకున్నారు. సంగారెడ్డి టీఎన్ న్యూస్ పట్టణ అధ్యక్షుడిగా యాదవ రెడ్డి కార్యదర్శిగా వెంకటేష్, అసోసియేట్ అధ్యక్షులుగా రమేష్, కోశాధికారిగా హైమత్ ఖాన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంక్షేమ కార్యక్రమాల అమలు సంగటితంగా శక్తివంతంగా మరింత బలోపితం చేయడం నూతన కార్యవర్గం ప్రధాన లక్ష్యమని అన్నారు ఉద్యోగులందర్నీ సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సూచించారు ఉద్యోగుల ఐక్యత పరస్పర సహకారం సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు ఈ ఎన్నికల కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కాశీని శ్రీకాంత్ కోశాధికారి శ్రీనివాస్, కృష్ణ సుధామణి నాగేశ్వరరావు మల్లికార్జున్, రషీద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు ఈ నెల 20లోగా దరఖాస్తులు

**– నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.. వ్యాపారులకు ఏసీపీ యం.రవీందర్ రెడ్డి సూచన**



మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 14: దీపావళి పండుగను పురస్కరించుకుని తాత్కాలిక బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలనుకునే వ్యాపారులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని ఏసీపీ రవీందర్ రెడ్డి తెలిపారు. బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు సంబంధించి పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు.

తాత్కాలిక బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాణాసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. దుకాణాల ఏర్పాటులో అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.

బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసే ప్రాంతాల్లో ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. అనుమతులు పొందిన వ్యాపారులు మాత్రమే బాణాసంచా విక్రయాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు ఏర్పాటు చేయడం, భద్రతా ప్రమాణాలను నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా, సురక్షిత వాతావరణంలో జరుపుకునేలా వ్యాపారులు పోలీస్ శాఖకు సహకరించాలని ఏసీపీ యం.రవీందర్ రెడ్డి కోరారు.